భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం

అంబర్‌పేట ఛే నంబర్‌లో ఓ ఇంట్లో వరలక్ష్మీ పూజ నిర్వహించిన భక్తులు

బీఆర్ఎస్ నాయకుడు బి.నర్సింగ్‌రావుయాదవ్, అనిత దంపతులు నిర్వహించిన పూజలో పాల్గొన్న కార్పొరేటర్లు బి.పద్మావెంకటరెడ్డి, కన్నె ఉమారమేశ్‌యాదవ్, వై.అమృత

శ్రావణ శుక్రవారం బాగ్‌అంబర్‌పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ కె.పద్మావతి తన నివాసంలో వరలక్ష్మివ్రతాన్ని నిర్వహించారు. ఈ వ్రతంలో పాల్గొన్న మహిళలకు పసుపు బొట్టు అందజేసి వాయినాలు ఇచ్చారు. - అంబర్‌పేట

బతుకమ్మకుంట మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న భక్తులు



చార్మినార్ భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆలయంలో..

అంబర్‌పేట, ఆగస్టు 16 : శ్రావణమాసంలో మహిళలు భక్తి శ్రద్ధలతో జరుపుకొనే వరలక్ష్మీ వ్రత పూజలను శుక్రవారం ప్రతి ఇంటిలో నిర్వహించారు. లక్ష్మీమాత విగ్రహాన్ని పెట్టి పూజలు చేశారు. బాగ్‌అంబర్‌పేట డివిజన్ బతుకమ్మకుంటలోని మైసమ్మ అమ్మవారిని వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకొని ధనలక్ష్మిగా అలంకరించారు. అమ్మవారికి ఉదయం అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కోట్ల శివకుమార్, సభ్యులు కోట్ల కిరణ్‌కుమార్, గౌరీశంకర్, సువర్ణ, మాధవి, రితన్య భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు గావించారు. గోల్నాకలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బి.నర్సింగ్‌రావు యాదవ్, అనిత దంపతులు నిర్వహించిన వరలక్ష్మీపూజలో కార్పొరేటర్లు బి.పద్మావెంకటరెడ్డి, కన్నె ఉమారమేష్‌యాదవ్, వై.అమృత పాల్గొన్నారు.

భాగ్యలక్ష్మీ ఆలయంలో..

సుల్తాన్‌బజార్ : వరలక్ష్మీ వ్రతం సందర్భంగా చార్మినార్ భాగ్యలక్ష్మీ అమ్మవారి ఆలయంలో భారతీయ ప్రాణి మిత్ర రమేష్ జాగిర్దార్ మెమోరియల్ ఫౌండేషన్ అధ్యక్షుడు జయా జాగిర్దార్ పూజలు చేశారు.

నేడు పీపుల్స్ ఎడ్యుకేషన్ ట్రస్టు 5వ వార్షికోత్సవం

తెలుగు యూనివర్సిటీ, ఆగస్టు 16 : పీపుల్స్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఐదో వార్షికోత్సవాన్ని అబిడ్స్, గన్‌ఫౌండ్రీలోని సూర్యలోక్ కాంప్లెక్స్‌లో 17న సాయంత్రం 4 గంటలకు నిర్వహిస్తున్నట్లు ట్రస్టు చైర్మన్ సీహెచ్ బాలకృష్ణ శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ డి. ప్రసాద రావు, చెన్నూరు ఎమ్మెల్యే జి. వివేక్ వెంకటస్వామి పాల్గొంటారని తెలిపారు.

పనులు సకాలంలో చేయాలి

అధికారులతో మాట్లాడుతున్న కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్

మెహిదీపట్నం, ఆగస్టు 16 : ప్రజలకు మౌలిక సదుపాయాలు మెరుగుపరచడానికి అభివృద్ధి పనులు త్వరగా చేపట్టాలని కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. శుక్రవారం జీహెచ్ఎంసీ సర్కిల్ -13 ఇంజినీరింగ్ ఈఈ వెంకట్ శేషయ్య, డిప్యూటీ ఈఈ రామకృష్ణ, ఏఈలతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మహ్మద్ అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ల ప్రతినిధులు వజీ ఉజ్జమాసిద్ధికీ,మహ్మద్ హరూన్ ఫర్హాన్,అమీర్ పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

యువకులు క్రీడల్లో రాణించాలని నాం పల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ అన్నారు. విజయ్‌నగర్‌కాలనీలో ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో జరుగుతున్న అండర్-19 ఫుట్‌బాల్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ ఎంఐఎం నాయకులు జాఫర్‌ఖాన్, డాక్టర్ షేక్ ఖాసీంలతో కలిసి ప్రారంభించారు.

- మెహిదీపట్నం

సదస్సులో మాట్లాడుతున్న ప్రొఫెసర్ హరగోపాల్

ప్రత్యేక ఉపాధ్యాయుల విధులను క్రమబద్ధీకరించాలి

చిక్కడపల్లి,ఆగస్టు16 : ప్రత్యేక ఉపాధ్యాయుల విధులను క్రమబద్ధీకరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. తెలంగాణ ఎన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్స్ యూనియన్(ఐఈఆర్‌పీఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో 'ప్రత్యేక అవసరాలు గల పిల్లల (సీడబ్ల్యూఎస్ఎన్) విద్యాహక్కు సవాళ్లు - ఐఈఆర్‌పీ ఉపాధ్యాయుల పాత్ర' పై సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా సుప్రీం కోర్టు తీర్పునకు అనుగుణంగా దివ్యాంగ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. 20 ఏండ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో దివ్యాంగ పిల్లలకు నాణ్యమైన విద్యాబోధన అందిస్తూ కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న 756 మంది ప్రత్యేక ఉపాధ్యాయులైన ఐఈఆర్‌పీల విధులు క్రమబద్ధీకరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ.. ఐఈఆర్‌పీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిలివేరి వెంకటేశం, లక్ష్మీనారాయణ, కె.కిరణ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

సర్వాయి పాపన్నకు ఘన నివాళి

తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవ సభను శుక్రవారం చిక్కడపల్లిలో నిర్వహించారు. ఎమ్మెల్యే ముఠాగోపాల్ హాజరై ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ బాలగౌని బాల్‌రాజ్ గౌడ్, కమిటీ రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలికట్టె విజయ్‌కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ గడ్డమీది విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

- చిక్కడపల్లి

బీఆర్ఎస్ ఎదుగుదలను ఓర్వలేక తప్పుడు ప్రచారం

ముషీరాబాద్, ఆగస్టు 16 : బీఆర్ఎస్ పార్టీ ఎదుగుదల చూసి ఓర్వలేక, ప్రజలను తప్పుదోవ పట్టించడానికి కొన్ని రాజకీయ పార్టీలు, సోషల్ మీడియా పనిగట్టుకొని ప్రచారం చేస్తున్నాయని బీఆర్ఎస్ గ్రేటర్ నేత ఎంఎన్ శ్రీనివాసరావు శుక్రవారం ప్రతికా ప్రకటనలో ఖండించారు. కొంతమంది అధికార పార్టీకి కొమ్ముకాస్తూ తప్పుడు వార్తలను ఎప్పటికప్పుడు ప్రచురిస్తున్నాయని ఒక ప్రకటనలో ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయిందని, తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందన్నారు.

రాఖీలకు కార్గో సేవలు

సుల్తాన్‌బజార్,ఆగస్టు 16: రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని ఆర్టీసీ ఆధ్వర్యంలో మహిళలకు రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న తమ అన్నదమ్ములకు రాఖీలు,స్వీట్స్‌ను కార్గో ద్వారా పంపేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు టీజీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ రంగారెడ్డి,నల్గొండ జిల్లాల ఏటీఎంసీ రవీందర్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎంజీబీఎస్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బుకింగ్ కౌంటర్ ద్వారా కల్పిస్తున్న ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.మరింత సమాచారం కోసం 9154298742,9154298733 నంబర్‌లలో సంప్రదించాలని కోరారు.

డివిజన్ అభివృద్ధికి కృషి

కాచిగూడ : రాజకీయాలకు అతీతంగా డివిజన్‌ను అభివృద్ధి చేస్తానని కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్ అన్నారు. కాచిగూడ మెయిన్ రోడ్డులో నూతనంగా వేసిన వర్షాపు నీటి పైపులైన్ పనులను శుక్రవారం పాదయాత్ర నిర్వహించి తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ కలుషిత నీరు రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో కన్నె రమేశ్‌యాదవ్, జలమండలి ఏఈ విశ్వతేజ, వాసు, మల్లికార్జున్, రవియాదవ్,సంతోష్ పాల్గొన్నారు.

యాదవులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలి

కాచిగూడ : ప్రభుత్వం యాదవులకు నామినేటెడ్ పదవులు ఇచ్చి, చట్టసభల్లో ప్రాముఖ్యత కల్పించాలని అఖిలభారత యాదవ సంఘం అంబర్‌పేట ఇన్‌చార్జి జంగాల అనిల్‌కుమార్‌యాదవ్ అన్నారు. యాదవ సంఘం జాంబాగ్‌లో శుక్రవారం రాజ్యసభ సభ్యుడు మందాడి అనిల్‌కుమార్‌యాదవ్‌కు సన్మాన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాచిగూడలో విలేకరులతో మాట్లాడుతూ యాదవులు రాజకీయంగా, ఆర్థికంగా రాణించాలంటే ప్రభుత్వం నామినేటెడ్ పదవులను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

మెహిదీపట్నం, ఆగస్టు 16 : విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా ఆసిఫ్‌నగర్ సబ్‌డివిజన్ పరిధిలోని 11 కేవీ నాంపల్లి ఏరియా హాస్పిటల్ ఫీడర్,11 కేవీ రెడ్‌హిల్స్ ,11 కేవీ మెహిదీపట్నం కేబుల్ ,11 కేవీ నిలోఫర్ హాస్పిటల్ ,11 కేవీ ఎన్ఎండీసీ ,11 కేవీ జేబాబాగ్ ,11 కేవీ ప్రశాంత్‌నగర్ ,11 కేవీ సాలెనగర్ ,11 కేవీ ఓయూ కాలనీ,11 కేవీ రాధానగర్ ,11 కేవీ మల్కం చెరువు ,11 కేవీ మినీ ఓయూ కాలనీ,11 కేవీ బీఎస్ఎన్ఎల్ ,11 కేవీ హకీంపేట్ ,11 కేవీ హుమాయూన్‌నగర్ ఫీడర్ల ప్రాంతాల్లో శనివారం సరఫరా నిలిపివేస్తున్నట్లు సీబీడీ ఏడీ తెలిపారు.

ఉదయం 10 నుంచి 11 : 30 వరకు..

నాంపల్లి ఏరియా, టోలీ మసీద్, అలందులిల్లా హోటల్, హబీబ్‌నగర్, అప్జల్‌సాగర్,బజార్‌ఘాట్, నాంపల్లి ఏరియా హాస్పిటల్ ప్రాంతాలు

ఉదయం 11 :30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు..

లక్డీకాపూల్, ఫ్యాప్సీ బిల్డింగ్, బజార్ ఘాట్, ప్రగతి ప్రెస్ ప్రాంతాలు

మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4: 30 వరకు..

హిల్‌కాలనీ, వి.వి. కాలనీ, ఎల్ఐసీ కాలనీ, ఎంఐజీహెచ్, దిల్‌సాద్‌నగర్, క్రాంతినగర్, అంబా థియేటర్, ఇన్‌కంట్యాక్స్ కాలనీ, రామ్మూర్తి కాలనీ, మెహిదీపట్నం బస్‌డిపో ప్రాంతాలు

ఉదయం 10 :30 నుంచి 11గంటల వరకు..

నిలోఫర్ హాస్పిటల్, లక్డీకాపూల్, ఏసీగార్డ్స్, సలీం ఫంక్షన్ హాల్, నాంపల్లి పీఎస్, టౌన్‌ప్లానింగ్, ఎన్నికల కమిషనర్ కార్యాలయం, జీహెచ్ఎంసీ కమిషనర్ కార్యాలయం, గంగాజమున హోటల్, హకీ గ్రౌండ్, మాసాబ్‌ట్యాంక్, యూనివర్సల్ బేకరి, ఆంధ్రాబ్యాంక్, జేఎన్టీయూ వెనకవైపు, శాంతినగర్, క్యాస్టిల్ హిల్స్, ఎన్ఎండీసీ, విజయ్‌నగర్ కాలనీ, గాంధీ విగ్రహం, జేబాబాగ్, ఆసిఫ్‌నగర్ పీఎస్, మురాద్‌నగర్, ఇమ్లికాఖుడ్, మిలన్ టాకీస్, మెహిదీపట్నం మెయిన్ రోడ్ ప్రాంతాలు

ఉదయం 11 నుంచి 11 : 30 వరకు..

ఎన్ఆర్ఐ కాలనీ,కేజీఎన్ హోటల్,ప్రశాంత్‌నగర్,బాపూఘాట్,పెన్షన్‌పురా,లంగర్‌హౌస్ మార్కెట్,అంబేద్కర్‌నగర్,లక్ష్మీనగర్,మిలటరీ హాస్పిటల్,ఇందిరానగర్,ఫ్లోర్‌మిల్,సాలెనగర్ కంచ,ధాన్‌కోట,ఓయూ కాలనీ,హుస్సేన్‌షా వలి దర్గా ప్రాంతాలు

ఉదయం 11 :30 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు..

రాధానగర్, మహాప్రస్థానం,జేఆర్సీ ఫంక్షన్ హాల్, రాయదుర్గం, ఐనాల బస్తీ, ఎల్లమ్మ టెంపుల్, రాయదుర్గం ఔట్‌పోస్ట్, సాయిరత్నా కాలనీ, మినీ ఓయూ కాలనీ, గ్యాస్ గోడౌన్ ప్రాంతాలు

మధ్యాహ్నం 12 నుంచి 12 :30 వరకు..

బీఎస్ఎన్ఎల్ ఆఫీస్, మెరాజ్ కాలనీ, ఐఏఎస్ కాలనీ, ఛోటా జానకీనగర్, భక్తావర్ గూడ, జానకీనగర్, పారామౌంట్ కాలనీ, ఎంసీహెచ్ కాలనీ, హకీంపేట్, అల్‌హస్నత్ కాలనీ, యూసుఫ్ టెక్డి, మిరాజ్ కాలనీ, మిలటరీ ఏరియా, మందార్ రెస్టారెంట్, హుమాయూన్‌నగర్, మెహిదీపట్నం, ఎంఐజీహెచ్, శ్రీరాంనగర్, మురాద్‌నగర్ ప్రాంతాలు.

ముషీరాబాద్, ఆగస్టు 16: టీఎస్ఎస్‌పీడీసీ ఆజామాబాద్ డివిజన్ 11 కేవీ నారాయణగూడ, గోల్కొండ ఎక్స్ రోడ్డు, జిందాతిలిస్మాత్, జామైఉస్మానియా పీఢర్ల పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం సరఫరా నిలిపివేయనున్నట్లు ఏడీఈ ఎం.విజయభాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఉదయం 10 నుంచి 11:30 గంటల వరకు

నారాయణగూడ, గోల్కొండ ఎక్స్ రోడ్ పీఢర్‌ల పరిధిలోని లింగంగల్లి, ఈడబ్ల్యూ కార్టర్స్ అరోరా డిగీ కాలేజ్,

నెహ్రూనగర్, సూర్యానగర్, మానస ఎన్‌క్లేవ్, ఎక్ మీనార్ మసీదు, కృష్ణకాలనీ, శివాలయం టెంపుల్, ముషీరాబాద్ పోలీస్టేషన్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తారు.

మధ్యాహ్నం 3 నుంచి 4 : 30 గంటల వరకు

జిందాతిలిస్మాత్, జామై ఉస్మానియా ఫిఢర్ పరిధి లో జిందాతిలిస్మాత్, శంకర్‌నగర్, దుర్గానగర్, అన్నపూర్ణ నగర్, జామై ఉస్మానియా, ఎస్‌బీహెచ్ కాలనీ, లలితానగర్, అంబర్‌నగర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.

తనికెళ్ళ భరణికి ఘన సన్మానం

సంగమం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ హాస్యనటుడు, సాహితీవేత్త తనికెళ్ళ భరణి ఎస్.ఆర్. యూనివర్సిటీ వారిచే గౌరవ డాక్టరేట్ అందుకున్న సందర్భంగా రవీంద్రభారతిలో తనికెళ్ళ భరణికి సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.సంజయ్‌కిశోర్ సభా అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సినీనటి, కూచిపూడి నాట్యగురువు మంజుభార్గవి,ప్రముఖ సాహితీవేత్త సుద్దాల అశోక్ తేజ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి తనికెళ్ళ భరణిని మెమెంటోతో సత్కరించారు. కార్యక్రమంలో పలువురు సినీ ప్రముఖులు, నటులు, సాహితీవేత్తలు పాల్గొన్నారు.

- రవీంద్రభారతి

మూడో చెవి పుస్తకావిష్కరణ

రవీంద్రభారతి,ఆగస్టు 16 : తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శుక్రవారం రవీంద్రభారతిలో ప్రముఖ కవి ప్రతాప్ రాజులపల్లి రచించిన 'మూడోచెవి' పుస్తకావిష్కరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నటుడు,రచయిత తనికెళ్ళ భరణి, ప్రముఖ మానసిక వైద్యుడు డా. ఇండ్ల రామసుబ్బారెడ్డి, డా హనుమంత రాయుడులు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి మూడో చెవి పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సినీనటుడు తనికెళ్ళభరణి మాట్లాడుతూ రచయిత ప్రతాప్ రాజులపల్లి చెవిటి, వినికిడి పిల్లలపై అద్భుతమైన పుస్తకం రాయడం అభినందనీయమన్నారు. అనంతరం పుస్తకాన్ని శిశువైద్యుడు డా.హనుమంత రాయుడికి అంకితం చేశారు.ఈ కార్యక్రమంలో మాదిరెడ్డి కొండారెడ్డి, రవీంద్రభట్,చిరంజీవి నిరంజన్ ,కోడూరు ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న యువ నర్తకీమణులు

నృత్య కిన్నెర ఆధ్వర్యంలో ఆధునిక భరతముని పోణంగి శ్రీరామ అప్పారావు శత జయంతి ముగింపు సందర్భంగా తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో నృత్యగురువులు డాక్టర్ శోభానాయుడు శిష్యురాలు హైమావతి, ఉషాగాయతి శిష్యురాలు సంజనల కూచిపూడి నృత్య ప్రదర్శన కనుల పండుగగా సాగింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మణ్ నర్తకీమణులు ఉన్నత విద్యతో పాటు కళల అభ్యాసంలో చూపిస్తున్న శ్రద్ధను అభినందించారు. సాహితీవేత్త ఓలేటి పార్వతీశం ప్రసంగిస్తూ భరతముని నాట్య శాస్త్రాన్ని శ్రీరామ అప్పారావు తనదైన శైలిలో సులభంగా అందించారని వివరించారు.

- తెలుగు యూనివర్సిటీ

మహిళ అదృశ్యం

కార్వాన్, ఆగస్టు 16 : ఓ మహిళ తప్పిపోయిన ఘటన టప్పాచబుత్రా పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ రాములు తెలిపిన వివరాల ప్రకారం.. జాఫర్‌గుడాలోని అన్నపూర్ణ ఆలయం సమీపంలో ప్రదీప్ కుమార్ భార్య, ముగ్గురు పిల్లలతో కలిసి నివసిస్తున్నాడు. ఈ నెల 10న ప్రదీప్ ఇంటికొచ్చే సరికి స్వప్న ఎవరితోనో ఫోన్‌లో మాట్లాడుతున్నది. ఇది గమనించిన భర్త భార్యపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఫోన్ లాక్కుని బయటకు వెళ్లి తిరిగి రాత్రి ఇంటికొచ్చేసరికి భార్య కనిపించలేదు. ఆమె సమాచారం తెలువకపోవడంతో టప్పాచబుత్రా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ. యాదయ్య తెలిపారు. మహిళ ఆచూకీ తెలిసిన వారు 8712568955లో తెలపాలని పోలీసులు కోరారు.

మరో ఘటనలో..

ఓ యువకుడు తప్పిపోయిన ఘటన టప్పాచబుత్రా పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ రాములు తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్‌బీఐ కాలనీ వెంకటేశ్వర రెసిడెన్సీలో పది నెలలుగా ప్రశాంత్‌రెడ్డి అతడి సోదరుడు జైపాల్‌రెడ్డితో కలిసి నివసిస్తున్నారు. వీరి స్వస్థలం వికారాబాద్ జిల్లా మట్టిమీన పల్లి . ఈ నెల 4న ఉదయం బయటకు వెళ్లిన ప్రశాంత్‌రెడ్డి రాత్రి అయినా రాలేదు. తన సోదరుడు జైపాల్ రెడ్డి టప్పాచబుత్రా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ యాదయ్య తెలిపారు.

24 గంటలు వైద్యసేవలు బంద్..

సుల్తాన్‌బజార్ : కోల్‌కతాలో పోస్ట్ గ్రాడ్యుయేట్ దారుణహత్యకు నిరసనగా నేడు ఉదయం 6 నుంచి ఆదివారం ఉదయం 6 గంటల వరకు దేశవ్యాప్తంగా ఎమర్జెన్సీ మినహా వైద్య సేవలను 24 గంటల పాటు నిలిపివేసేందుకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపునిచ్చిందని ఐఎంఏ రాష్ట్ర శాఖ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొంది. వైద్యులు ప్రధానంగా మహిళలు హింసకు గురవుతున్నారన్నారు. దవాఖానలు, క్యాంపస్‌లో వైద్యులకు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలు, అధికారులపై ఉందని ఐఎంఏ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు డాక్టర్ పి. కాళీ ప్రసాద్‌రావు పేర్కొన్నారు.

టూ వీలర్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

ముషీరాబాద్ టూ వీలర్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం వీఎస్టీ సర్వ సభ్య సమావేశంలో ఎన్నుకున్నారు. అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఎం.జగన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా జగదీష్, కోశాధికారిగా వెంకట్‌రావు, ఉపాధ్యక్షులుగా బల్లా ప్రశాంత్, ఎస్‌వి రెడ్డి, శ్రీనివాస్, సబ్జాద్, తిరుపతి సీతా బాలకృష్ణ, రాజు, కరుణాకర్ నియమితులయ్యారు. ఈ కార్యక్రమాని ముఖ్య అతిథులుగా హైదరాబాద్, మల్కాజిగిరి రంగారెడ్డి జిల్లాల అధ్యక్షుడు అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి నరేంద్ర యాదవ్, అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బాలకృష్ణ పాల్గొన్నారు.

- చిక్కడపల్లి

నిందితులను కఠినంగా శిక్షించాలి:ఉస్మానియా జూడాలు

ఉస్మానియా మెడికల్ కళాశాల నుంచి ఉస్మానియా దవాఖాన వరకు ర్యాలీ నిర్వహిస్తున్న జూనియర్ డాక్టర్లు

సుల్తాన్‌బజార్,ఆగస్టు 16. కోల్‌కతాలోని ఆర్‌జీ కార్ మెడికల్ కళాశాలలో పీజీ రెండో సంవత్సరం చదువుతున్న జూనియర్ డాక్టర్ మౌమితా దేబ్‌నాథ్‌పై జరిగిన దారుణ హత్యకు పాల్పడిని నిందితుడిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఉస్మానియా జూనియర్ డాక్టర్లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు శుక్రవారం కోఠిలోని ఉస్మానియా మెడికల్ కళాశాల నుంచి ఉస్మానియా దవాఖాన వరకు ప్లకార్డులు ప్రదర్శిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జూడా మౌమితా దేబ్‌నాథ్ దారుణ హత్యకు గురై రోజులు గడుస్తున్నా నిందితులను ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడంపై జూడాలు దీపాంకర్, ఇసాక్, సురేష్‌కుమార్,రాహుల్, చంద్రిక, హరిని, జగన్, ప్రవీణ్‌లు మండిపడ్డారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోల్‌కతాలో జూడా దారుణహత్య ఘటనలో నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు.

నైపుణ్యతతో చదివితే అద్భుత విజయాలు

మాట్లాడుతున్న కార్పొరేషన్ చైర్‌పర్సన్ సుజాత

కాచిగూడ, ఆగస్టు 16 : నైపుణ్యతతో చదివితే విద్యలో అద్భుత విజయాలు సాధించవచ్చని తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్ప సుజాత అన్నారు. శుక్రవారం వైశ్యహాస్టల్ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ గుడుగుంట్ల ధనుంజయ్ అధ్యక్షతన వివిధ కోర్సులను అభ్యసిస్తున్న విద్యార్థులకు వైశ్యహాస్టల్‌లో వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా సుజాత హాజరై మాట్లాడుతూ విద్యార్థులు బలహీనతను దూరం చేస్తే విజయాలు సాధించవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఉప్పల రాజేశ్వర్, రవి ప్రసన్నకుమార్, రాజేశ్వర్ రావు, వి.నగేశ్, కూర రఘువీర్ పాల్గొన్నారు.

అలరించిన సాహిత్య రూపకం

రవీంద్రభారతి, ఆగస్టు 16 : అవధాన విద్యా వికాస పరిషత్ ఎస్‌బీఐ భరద్వాజ సేవాశ్రమ్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లి భారత్ వికాస్ పరిషత్ సత్సంగ్ హాల్‌లో భవన విజయం సాహిత్య రూపకం నాటక ప్రదర్శన జరిగింది. ఆనాటి అష్టదిగ్గజ కవుల పద్యాలను శ్రావ్యమైన రీతిలో నటులు ఆలపించి ప్రేక్షకులను అలరించారు. అనంతరం జరిగిన సభలో పద్యకవి, అల్లసాని పెద్దన పాత్రలో నటించిన వాడ్రేవు సత్యప్రసాద్‌కు కవి మూర్ధన్య బిరుదుతో సత్కరించారు.ఈ సభలో అతిథులుగా అనంత కృష్ణ, ఎన్‌వీడీఎస్ రాజు, కందుల ఫణీంద్ర,వెంకటరావు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

కాచిగూడ,ఆగస్టు 16: రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ రైల్వే హెడ్‌కానిస్టేబుల్ సమ్మయ్య వివరాల ప్రకారం.. రాంనగర్‌గుండు, బాలాజీనగర్‌కు చెందిన లక్ష్మీనారాయణ జామై ఉస్మానియా - విద్యానగర్ రైల్వేస్టేషన్‌ల మధ్య పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతో లక్ష్మీనారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

చికిత్స పొందుతూ కూలి..

మద్యానికి బానిసైన ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన కాచిగూడ పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. ఎస్సై జి.స